# మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 136 | ఆదివారం, 12 ఏప్రిల్ 2026 | పేజీలు : 4





### ఎంపీ వేం నరేందర్ రెడ్డిని కలిసిన
## టీఎస్‌జేయూ నేతలు
### జర్నలిస్టుల సమస్యలపై వినతి

హైదరాబాద్, మన చౌరాస్తా : రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని టీఎస్ జేయూ రాష్ట్ర అధ్యక్షుడు నారగౌని పురుషోత్తం గౌడ్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, కోశాధికారి పాపని నాగరాజు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను విన్న ఆయన పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కలిసిన వారిలో టీఎస్ జేయూ నేతలు మెరుగు చంద్రమోహన్, ముత్యం ముఖేష్, అశోక్, ఈద శ్రీధర్, ఉప్పలంచి నరేందర్, పోచంపల్లి రజత తదితరులు ఉన్నారు.



రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎస్‌జేయూ జనగామ జిల్లా అధ్యక్షులు ఉప్పలంచి నరేందర్



## పైరవీలు.. గియిరవీలు..
# ఝూన్తాన్తై..

### జనగామ కలెక్టర్
## యమ స్ట్రిక్ట్

- పాలనలో సందీప్ కుమార్ ఝూ తనదైన ముద్ర..
- నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యంపై స్పెషల్ ఫోకస్
- ప్రజావాణి సమస్యలపైనా ప్రత్యేక దృష్టి
- ప్రభుత్వ సేవలతో జిల్లా ప్రజలకు చేరువవుతున్న కలెక్టర్

జనగామ జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తనదైన ముద్రతో దూసుకెళ్తున్నారు. పైరవీలు చేసే రాజకీయ నేతలకు 'హం కిసీకో ఝూంతానై' అన్నట్టు వ్యవహరిస్తూ.. పని దొంగ వేశాలు వేసే అధికారులకు గట్టి వార్నింగ్ ఇస్తూ ప్రత్యేక శైలితో ముందుకు సాగుతున్నారు. పరిపాలనలో పారదర్శకత, సమన్వయం, మానవీయ దృక్పథం కలగలిపి కలెక్టర్ రోజురోజుకూ ప్రజలకు చేరువవుతున్నారు.

- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి

2






### గ్రామాల్లో సీసీటీలు
## ఏర్పాటు చేసుకోవాలి

- డీసీపీ రాజ మహేంద్ర నాయక్

జిల్లాలో ప్రతి గ్రామంలో సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ సూచించారు. శనివారం ఏసీపీ పాండురే చేతన్ నితిన్, సీఐ సత్యనారాయణ రెడ్డితో కలిసి జనగామ పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులతో సమావేశం నిర్వహించారు.

3 లో




4 లో

## పూలేకు ఘన నివాళి

- జిల్లాలో ఘనంగా పూలే జయంతి వేడుకలు

# పైరవీలు.. గియిరవీలు.. ఝూన్తాన్త్తై..

## జనగామ కలెక్టర్ యమ స్ట్రిక్ట్



జనగామ జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తనదైన ముద్రతో దూసుకెళ్తున్నారు. పైరవీలు చేసే రాజకీయ నేతలకు 'హం కిసీకో ఝూంతానై' అన్నట్టు వ్యవహరిస్తూ.. పని దొంగ వేశాలు వేసే అధికారులకు గట్టి వార్నింగ్ ఇస్తూ ప్రత్యేక శైలితో ముందుకు సాగుతున్నారు. పరిపాలనలో పారదర్శకత, సమన్వయం, మానవీయ దృక్పథం కలగలిపి కలెక్టర్ రోజురోజుకూ ప్రజలకు చేరువవుతున్నారు.

*- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి*

- పాలనలో సందీప్ కుమార్ ఝా తనదైన ముద్ర..
- నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందించడంపై స్పెషల్ ఫోకస్
- ప్రజావాణి సమస్యలపైనా ప్రత్యేక దృష్టి
- ప్రభుత్వ సేవలతో జిల్లా ప్రజలకు చేరువవుతున్న కలెక్టర్





### విద్య, వైద్య రంగాల్లో తనదైన ముద్ర



జిల్లాలో విద్య, వైద్య రంగాల మెరుగుదల కోసం కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. పాఠశాలలు, ఆసుపత్రుల్లో ఉదయం 8 గంటలకే ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ సేవల నాణ్యతను పర్యవేక్షిస్తున్నారు. విద్యార్థులకు సరైన బోధన, మధ్యాహ్న భోజనం, పది విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ మార్కులతో ప్రతిభ కనబరిచే విధంగా ప్రోత్సహిస్తూ, ఉపాధ్యాయులకు సూచనలు చేస్తూ, తానే స్వయంగా విద్యార్థులకు సులభ పద్ధతులచే బోధనలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. అలాగే ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన చికిత్స అందుతున్నాయా అనే అంశాలను స్వయంగా పరిశీలిస్తున్నారు. తనిఖీల సందర్భంగా లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. నిర్లక్ష్యానికి తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.

### అంగన్‌వాడీలపై నజర్

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మెరుగైన పోషకాహారం, ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచి, టీచర్లు, ఆయాల పనితీరును పర్యవేక్షిస్తూ సేవల నాణ్యతను పెంచుతున్నారు. పిల్లల హాజరు, పోషణ స్థితి, ఆరోగ్య పరీక్షలు, చిన్నారుల ఆరోగ్యంపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారు.




### మైనింగ్‌పై ఉక్కుపాదం..

జిల్లాలో అక్రమ మైనింగ్‌పై కలెక్టర్ ఉక్కుపాదం మోపుతున్నారు. అనుమతులు లేకుండా జరుగుతున్న తవ్వకాలను అరికట్టేందుకు నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, కఠిన చర్యలు తీసుకుంటున్నారు. మైనింగ్ అధికారులను అప్రమత్తం చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు. అలా ప్రభుత్వ ఆదాయం కాపాడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ, మైనింగ్ కార్యకలాపాలు నియమ నిబంధనలకు అనుగుణంగా సాగేందుకు కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. జిల్లాలో అక్రమ ఇసుక, గ్రావెల్ తవ్వకాలపై కలెక్టర్ ఉక్కుపాదం మోపుతున్నారు. తహసీల్దార్లు ఇచ్చే మాన్యువల్ కూపన్లను పూర్తిగా రద్దు చేసి, అన్ని అనుమతులను ఆన్‌లైన్ విధానంలోకి మార్చారు. జిల్లా స్థాయిలో పది మందితో కూడిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసి కట్టుదిట్టంగా పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఇసుక తరలింపునకు సంబంధించి అనుమతి లేకుండా ఎలాంటి తవ్వకాలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటూ కలెక్టరేట్ నుంచి మాత్రమే అనుమతి పొందేలా మైనింగ్ లీజు ఏరియాల బయట తవ్వకాలు జరగకుండా కఠినంగా ఆంక్షలు అమలు చేస్తున్నారు. కలెక్టర్ తీసుకునే చర్యలతో జిల్లాలో అక్రమ తవ్వకాలు, అక్రమ ఇసుక రవాణా గణనీయంగా తగ్గి, ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే దిశగా దోహదపడుతోంది.

### ప్రజావాణితో ప్రజలకు చేరువ..

ప్రజావాణి కార్యక్రమం ద్వారా కలెక్టర్ జిల్లా పరిపాలనలో ప్రజలకు నమ్మకాన్ని అందిస్తున్నారు. అర్జీదారుల సౌకర్యార్థం కుర్చీని ఏర్పాటు చేసి, వారి వినతులను కలెక్టర్ తానే స్వయంగా స్వీకరిస్తూ, ఫిర్యాదులను విని, క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులను వెంటనే స్పందించేలా ఆదేశాలు జారీ చేస్తున్నారు. ప్రతి అర్జీపై శ్రద్ధ చూపుతూ, వేగవంతమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. సమస్యల పరిష్కారంలో పారదర్శకత, సమయపాలన పాటించడంతో ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు నిజమైన భరోసాగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

### సమయపాలనపై ఫోకస్

జిల్లా పరిపాలనలో సమయపాలనకు కలెక్టర్ ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారు. అధికారులు, ఉద్యోగులు సమయానికి విధులకు హాజరై, బాధ్యతాయుతంగా పనిచేయాలనే దిశగా పలు మార్గదర్శకాలను పక్కాగా (ఫేషియల్ అటెండెన్స్) అమలు చేశారు. వివిధ శాఖల కార్యాలయాల్లో పెండింగ్ ఫైల్‌ల ఆలస్యాలను తగ్గించి, పనుల వేగాన్ని పెంచేలా చర్యలు తీసుకున్నారు. ఈ క్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని ఒకే తాటిపైకి తీసుకువచ్చి, సమన్వయంతో పనిచేసే వాతావరణాన్ని ఏర్పరచారు. సమయపాలనను ఖచ్చితంగా పాటించడం వల్ల ప్రజలకు సేవలు వేగంగా అందుతుండటం విశేషం.

### పారదర్శకంగా నియామకాలు..

జిల్లాలోని వివిధ శాఖల ద్వారా అవుట్సోర్సింగ్ పోస్టుల భర్తీ ప్రక్రియలో కలెక్టర్ పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అభ్యర్థుల ఎంపికలో ఎటువంటి అనుమానాలకు, పొరపాట్లకు తావులేకుండా పరీక్షలు, ఇంటర్వ్యూలను నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నారు. అర్హతలు, మెరిట్ ఆధారంగా ఎంపిక జరిగేలా స్పష్టమైన విధానాలను అమలు చేస్తున్నారు. కలెక్టర్ చేపట్టే ఈ చర్యల వల్ల అర్హత గల నిరుద్యోగుల్లో నమ్మకం పెరిగి, నియామక ప్రక్రియపై విశ్వాసం బలపడుతోంది

### ఈ– ఆఫీసుకు శ్రీకారం

జిల్లాలో పరిపాలనను ఆధునికీకరించేందుకు కలెక్టర్ ఈ ఆఫీసు విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. ఫైళ్ల నిర్వహణను డిజిటల్ విధానంలోకి మార్చి, పేపర్ లెస్ పరిపాలనకు శ్రీకారం చుట్టారు. ఈ విధానంతో పనుల వేగం పెరగడంతో పాటు పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం మెరుగుపడుతోంది. అధికారులు, ఉద్యోగులు సులభంగా ఫైళ్లను ట్రాక్ చేయగలుగుతూ నిర్ణయాల ప్రక్రియ వేగవంతమవుతోంది. సాంకేతికతను వినియోగిస్తూ పరిపాలనలో మార్పులు తెస్తూ కలెక్టర్ సమర్థవంతమైన సేవలందించడంలో కొత్త దిశను చూపిస్తున్నారు.

### విమర్శలను లెక్క చేయక..

**సందీప్ కుమార్ ఝా జనగామ కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయనపై అనేక విమర్శలు వెల్లువెత్తాయి. అలాగే కలెక్టరేట్ ప్రహరీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డబ్బాల తొలగింపునకు ఆయన చేపట్టిన చర్యలు మీడియాలో మరింత దుమారం లేపాయి. కానీ.. కలెక్టర్ అవేమీ పట్టించుకోకుండా పాలనలో తనదైన ముద్ర వేసుకుంటూ ముందుకు సాగడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరేలా కృషి చేస్తూ ప్రభుత్వ సేవలను ప్రజల దగ్గరకు తీసుకువెళుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాధారణ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను ఆప్యాయంగా విని పరిష్కరించడంలో కలెక్టర్ ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. తక్కువ సమయంలోనే తన పని తీరు ద్వారా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని జనగామ జిల్లా అభివృద్ధికి బలమైన పునాది వేస్తున్నారు.**



# ప్రజల ఆరోగ్య రక్షణలో ఫార్మసీల బాధ్యత కీలకం

- ఔషధ దుకాణాలను నిబంధనల మేరకు నడపాలి
- ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించరాదు
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**జనగామ, మన చౌరాస్తా :** ప్రజల ఆరోగ్య రక్షణలో ఫార్మసీల బాధ్యత కీలకమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య వారోత్సవాల కింద ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో చివరి రోజున డ్రగ్స్ కంట్రోల్ అండ్ రెగ్యులేటరీ స్ట్రెంథెనింగ్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసిపి పండరి చేతన్ నితిన్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఔషధ దుకాణాలు చట్టబద్ధంగా, నియమావళి ప్రకారం నడపాలని స్పష్టం చేశారు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం ప్రకారం ప్రతి మెడికల్ షాప్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్, లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. రిజిస్టర్ ల నిర్వహణలో లోపాలు లేకుండా, రికార్డులను సక్రమంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ చట్టం ఎంతో శక్తిమంతమైన నియంత్రణ చట్టమని పేర్కొన్నారు. అలాగే మున్సిపల్ నిబంధనల విషయానికొస్తే, మెడికల్ షాపులు నివాస భవనాల్లో కాకుండా వాణిజ్య భవనాల్లోనే నడపాలని సూచించారు. దుకాణం ప్రారంభించిన తర్వాత ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని, డ్రగ్ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్ వేర్వేరు అని, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్, ఫైర్ సేఫ్టీ లైసెన్స్ వంటి అనుమతులు కూడా ఖచ్చితంగా తీసుకోవాలని సూచించారు. వాణిజ్య భవనాలకు సంబంధించిన పన్నులను సమయానికి చెల్లించాలని ఆదేశించారు. ఔషధాల విక్రయంలో జాగ్రత్తలు పాటించాలని, ఓవర్ ది డ్రగ్ మందులు, ప్రిస్క్రిప్షన్ మందుల మధ్య తేడాను గుర్తించాలని సూచించారు. ప్రిస్క్రిప్షన్ మందులు వైద్యుల చీటి లేకుండా ఇవ్వకూడదని, అదే విధంగా జిరాక్స్ కాపీలు, వాట్సాప్ ద్వారా వచ్చిన ప్రిస్క్రిప్షన్ల ఆధారంగా మందులు ఇవ్వరాదని తప్పనిసరిగా ఒరిజినల్ ప్రిస్క్రిప్షన్ మాత్రమే పరిగణించాలన్నారు. ఏవైనా అనుమానాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ఔషధ దుకాణాలు నిబంధనలు పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన మందుల విక్రయాలు చేయాలని కలెక్టర్ కోరారు. అదే విధంగా ఈ డ్రగ్స్ కంట్రోల్ అవగాహన ర్యాలీలో పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో డ్రగ్ ఇన్స్పెక్టర్ అందించిన ప్రదర్శనను అభినందిస్తూ, వారి కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఇతర సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, కెమిస్టులు, ఫార్మసీ ప్రతినిధులు, ఫార్మసీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలి

## వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్




**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో ప్రతి గ్రామంలో సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ సూచించారు. శనివారం ఏసీపీ పాండురే చేతన్ నితిన్, సీఐ సత్యనారాయణ రెడ్డితో కలిసి జనగామ పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా గ్రామాల్లో భద్రత మరింత బలోపేతం అవుతుందని, నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగపడుతాయని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను సులభంగా గుర్తించవచ్చని వివరించారు. అలాగే చోరీలు, వాహన దొంగతనాలు వంటి ఘటనలను నివారించడంలో సీసీటీవీ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పై తమ సమ్మతి తెలిపారు.

# నేడు బహుజన కవి సమ్మేళనం



**జనగామ, మన చౌరాస్తా :** మహాత్మా జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని, సమతావాది బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం బహుజన కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు, అంబేద్కర్ సేవా పురస్కార గ్రహీత, దళిత రత్న కన్నారపు శివశంకర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా కేంద్రంలోని ఏబీవీ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం సాయంత్రం 5 గంటలకు కవి సమ్మేళనం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. కుల నిర్మూలనసమ సమాజం స్థాపన అనే అంశంపై కవులు, రచయితలు, కళాకారులు తమ కవితలు గానం చేస్తారని తెలిపారు. జిల్లాలోని కవులు, రచయితలు, కళాకారులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# కేంద్ర మంత్రిని కలిసిన హుస్నాబాద్ మాల మహానాడు నాయకులు

**హైదరాబాద్, మన చౌరాస్తా :** హైదరాబాద్ మంజీర అతిథి గృహంలో జరిగిన ఆర్ పి ఐ (ఏ) పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశంలో కేంద్ర మంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షులు రామ్‌దాస్ అథవాలేని జాతీయ మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆరె కిశోర్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇటీవల మూడోసారి రాజ్యసభకు ఎన్నికైన ఆయనకుశాలువాతో ఘనంగా సన్మానం చేశారు. నియోజకవర్గంలోని దళిత, బహుజన సమస్యలను కేంద్ర మంత్రికివివరించారు. తెలంగాణలో ఆర్ పిఐ(ఏ) పార్టీని బలోపేతం చేయాలని, కలిసి పనిచేయాలని కేంద్ర మంత్రి సూచించగా, దళితబహుజన సమస్యలపై పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాల శ్రీనివాస్, సుంకె రమేష్, దేగల సతీష్, ద్యాగాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలపై సీపీఎం ఇంటింటి సర్వే

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో ఈరోజు జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది, ఈ సమావేశానికి ఉప సర్పంచ్ లింగనబోయిన రాజు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా మండల కార్యదర్శి మునిగెల రమేష్ హాజరై మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న ప్రజా సమస్యలు తెలుసుకొనుటకై సిపిఎం ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఈనెల 13 నుండి 16 వరకు గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని కలిసి వార్డులలో ఉన్న సమస్యలు తెలుసుకునుటకై పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ సర్వేలో వచ్చిన సమస్యలపై ప్రభుత్వ అధికారులతో మాట్లాడి ఆ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కత్తుల రాజు తోడెంగల ఐలయ్య కుర్ర ఉప్పలయ్య మంద మహేందర్ శాఖ కార్యదర్శులు నాయకులు నెలమంచ రాంరెడ్డి దాసరి కొమురయ్య రామగోని సతీష్ గోడిశాల యాదగిరి సట్ల రాజు దైద కుమార్ లింగనబోయిన కుమార్ మేదరవైన కరుణాకర్ లింగనబోయిన శ్రీకాంత్ మంద మొగిలి అన్నెపు రాజు నీరటి సంపత్ కాసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, మన చౌరాస్తా :** పూలే స్ఫూర్తితో సమాజాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పూలే చిత్రపటానికి కలెక్టర్ జ్యోతి వెలిగించి, పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం డీసీపీ రాజ మహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్, అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, సిబ్బంది కూడా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు సమర్పించారు. కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఎన్. ఎల్. నరసింహ రావు, ఏబీసీడీఓ రవీందర్,




బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిద్దయ్య గౌడ్, పండుగ హరీశ్, చిర్రా వీరస్వామి, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల బాలరాజు, యాదవ సంఘం జనరల్ సెక్రటరీ మేకల సమ్మయ్య, గంటె ఉపేందర్ యాదవ్, సేవాదళ్ టౌన్ ప్రెసిడెంట్ బిర్రు సత్యనారాయణ, విశ్వబ్రాహ్మణ సంఘం జనరల్ సెక్రటరీ కృష్ణ మూర్తి, కురుమ సంఘం జనరల్ సెక్రటరీ మల్లేష్, రెడ్ క్రాస్ అధ్యక్షులు కన్నా పరశురాములు, విశ్వకర్మ సంఘం జిల్లా ప్రెసిడెంట్ రామేశ్వరాచారి, నరసింహ చారి, టీకేవీఎస్ వైస్ ప్రెసిడెంట్ అభినాష్ నంద, బీసీ జేఏసీ కో కన్వీనర్ మంగళంపల్లి రాజు, కేజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ వెంకట మల్లయ్య గౌడ్, దిశ సభ్యులు బక్క శ్రీనివాస్, బీసీ వసతి గృహాల అధికారులు, బీసీ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూలే జయంతి వేడుకలు

భీమదేవరపల్లి, మన చౌరాస్తా : మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిటీ మండల చైర్మన్ కొలుగూరి రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, భీమదేవరపల్లి మండల జేఏసీ చైర్మన్ బ్యాగల డి. సారయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. వారు మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళల అభ్యున్నతికి విశేష కృషి చేశారని తెలిపారు. 1873 సెప్టెంబర్ 24న ఆయన స్థాపించిన సత్యశోధక్ సమాజ్ ద్వారా దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు కల్పించేందుకు ఉద్యమం చేపట్టారని వివరించారు.

అలాగే, పూలే మరియు ఆయన భార్య సావిత్రి బాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన మహానుభావులని కొనియాడారు. 1848లో పూణేలో బాలికల కోసం తొలి పాఠశాలను స్థాపించి, మహిళలకు మరియు అణగారిన వర్గాలకు విద్య అందించేందుకు మార్గదర్శకులయ్యారని పేర్కొన్నారు. వితంతువుల కోసం ఆశ్రయం ఏర్పాటు చేసి, సమాజంలో మార్పుకు పునాది వేసిన సంస్కర్తగా పూలే నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, డాక్టర్ ఎదురులపురం తిరుపతి, ఎమ్మార్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్ల వెంకటస్వామి, మాదిగ తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పేలా ప్రకాష్, మాడుగుల అశోక్, మాజీ సర్పంచ్ గోనెల సంపత్ ముదిరాజ్, ఊస కోయిల ప్రకాష్, సుంచు రాంబాబు, దొంతర బోయిన రవి ముదిరాజ్, సుంచు ఐలయ్య ముదిరాజ్, తాళ్లపల్లి మధుకర్, అడ్వకేట్ రేణిగుంట్ల బిక్షపతి, ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి తూముల సదానందం, కాంతారావు, కాంగ్రెస్ నాయకులు మాడుగుల కొమురయ్య, అంబాల చక్రపాణి, బొల్లంపల్లి సంపత్, కనుక నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**కొప్పూర్‌లో...**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కొప్పూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మంద సమ్మయ్య హాజరయ్యారు. ఆయనతో పాటు వైస్ ప్రెసిడెంట్ ఆరుకాల కొమురయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ముల రవీందర్, వైస్ ప్రెసిడెంట్ మంద రాజు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంబేద్కర్ సంఘం సలహాదారులు బాకి సారయ్య, కొమ్ముల మొగిలి, గడిపే కనుకయ్య కూడా కార్యక్రమానికి హాజరై పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. యువ నాయకులు తూముల రణధీర్, గడిపే కొమర్, గడిపే వంశీ, గడిపే కుమారస్వామి పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ప్రత్యేక అతిథిగా కొడూరుపాక అంజయ్య హాజరై మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిరావు పూలే సమాజంలో సమానత్వం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# ప్రజాస్వామ్య మూలపురుషుడుడ పూలే

**జనగామ, మన చౌరాస్తా :** స్త్రీ విద్య సమాజ మార్పుకు మూలదారమని, మూఢ చారాలు ప్రగతికి నిరోధకమని, సమాజంలో ఉన్న మూఢాచారాలమీద ఎన్ని అడ్డంకులు ఎదురైనా పోరాడిన సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రావు, మడూరి వెంకటేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలో TSUTF ఆఫీస్ ఆవరణలో జరిగిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకల సందర్భంగా మాట్లాడుతూ అణగారిన వర్గాలలో అక్షర జ్యోతి వెలిగించడంతో పాటు ఆనాడు సమాజంలోని అనేక మూడాచారాల మీద పోరాటం చేస్తూనే, చదువు అందరికి అందేలా ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయడం, ప్రత్యేకించి స్త్రీ విద్యను ప్రోత్సాహించడం వారి ప్రత్యేకతని అన్నారు. బాల్యవివాహాలు, సతీ సహగమనం లాంటి దూరచారాల మీద పోరాటం కొన్ని వర్గాలకు కంటగింపుగా మారి అనేక అవమానాలకు గురిచేసిన మొక్కవోని దీక్షతో పోరాటం చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత సమాజంలో వారి స్ఫూర్తి అవసరమని,



మరింతగా స్త్రీ విద్య ను ముందుకుతీసుకు వెళ్లాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు కృష్ణమూర్తి, గడిపే శ్రీనివాస్ బాధ్యులు కనకయ్య, శ్రీనివాస్, మర్రెడ్డి, రవీందర్, మహేష్, నవీన్ నాగరాజు, సురేషబాబు, యాదగిరి ,శ్రీనివాస్, నవీన్ పాల్గొన్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**